విజ్ఞాన భారతావనిలో...

# విశిష్ట శాస్త్రవేత్తలు





- టి. శాంతాభాస్కర్

# 1. చరకుడు (క్రీ.పూ 8వ శతాబ్దం)



ఆయుర్వేద శాస్త్రానికి వెన్నెముకగా నిలిచి భారతీయ ఆయుర్వేదానికి అనితర సాధ్యమైన పరిపూర్ణత సాధించిపెట్టి ఆయుర్వేద శిఖామణిగా ఖ్యాతి గడించిన శాస్త్రవేత్త చరకుడు.

చరకుడు క్రీ.పూ 8వ శతాబ్దానికి చెందినవాడు. కాశ్మీరు ప్రాంతానికి చెందిన ఇతడు తన శిష్య వైద్యులతో గ్రామాలు తిరుగుతూ అక్కడి ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించేవాడు. ఇతడు గొప్ప ఆయుర్వేద శిఖామణిగా ఖ్యాతి గాంచారు. ఆయుర్వేద శాస్త్రానికి సుశ్రుతుడు గుండె అయితే చరకుడిని వెన్నెముకగా చెబుతారు. ఇతడు సంపన్నులకు, అతి సామాన్యులకు సమ ప్రాధాన్యత ఇస్తూ వైద్య సహాయం అందించాడు. ఇతని వల్ల ఆయుర్వేదం భారతదేశంలో బాగా వ్యాప్తి పొందింది. ఆయుర్వేద వైద్యం భారతదేశంలోని గ్రామగ్రామాన విస్తరించి, ప్రతి ఊళ్ళో ఒక ఆయుర్వేద వైద్యుడు ఉండేలా చేయడంలో చరకుడు, ఆయన శిష్యులు అవిరళ కృషి చేసినట్లు చరిత్ర చెబుతోంది.

చరకుని ఆయుర్వేద పరిజ్ఞానం మహెూత్కృష్టమైనది. చరక సంహిత పేరుతో ఈయన గొప్ప ఆయుర్వేద సమగ్ర విజ్ఞాన గ్రంథం రచించాడు. ఇది వెలువడిన కొన్ని శతాబ్దాల తర్వాత కూడా అనేక మంది వైద్య శాస్త్రవేత్తలు చరక సంహితను తిరిగి రచించి ఎన్నో వ్యాఖ్యానాలు చేసారు. వాళ్ళలో కాశ్మీకరుడు, ధృవబాల మొ॥గు వారు ముఖ్యులు. క్రీ.శ 987లో ఈ గ్రంథం అరబ్, పర్షియన్ భాషల్లోకి అనువదింపబడింది. రోగ చికిత్స కంటే రోగ నిరోదానికి అధికంగా ప్రాముఖ్యత

# 8. బీర్బల్ సహాని

## (14-11-1891 నుండి 10-4-1949)



పురావృక్ష శాస్త్ర పరిశోధనలలో శాస్త్రీయ విజ్ఞాన పరిశోధనలను కొత్త పుంతలు తొక్కించిన, భారతదేశానికి లభించిన అరుదైన శాస్త్రవేత్త బీర్బల్ సహాని.

బీర్బల్ సహాని 1891 నవంబరు 14న ఇప్పటి పాకిస్తాన్‌లోని పంజాబ్ రాష్ట్రం షహరాన్ పూర్ జిల్లాలోని బెహరా పట్టణంలో జన్మించాడు. ఈశ్వరీదేవి లాలారుచిరామ్ సహాని ఇతని తల్లిదండ్రులు. తండ్రి రసాయ శాస్త్ర అధ్యాపకుడు. స్వాతంత్ర్య సమర యోధులు. మోతీలాల్ నెహ్రూ, గోపాలకృష్ణ గోఖలే, సరోజినీ నాయుడు, మదన మోహన మాలవ్య వంటి కొందరు ప్రముఖులు సహాని తండ్రికి స్నేహితులు.

సహానికి బాల్యం నుండే మొక్కలు, రాళ్ళు, శిలాజాలను పరిశీలించడం అంటే ఎంతో ఇష్టం. దానికోసం కొండలు, గుట్టలు ఎక్కేవాడు. లాహోర్‌లోని భారత ప్రభుత్వ విశ్వ విద్యాలయ కళాశాలలో విద్యాభ్యాసం ప్రారంభించాడు. 1911 వరకు పంజాబ్ విశ్వ విద్యాలయంలో చదివాడు. ఇతడిని కలెక్టరుగానో, పోలీస్‌గానో చూడాలని ఇతని తండ్రి కోరుకునేవాడు. కానీ సహానికి వృక్ష శాస్త్రం మీద, మొక్కలు వాటి శిలాజాల తీరుతెన్నుల మీద ఆసక్తి ఎక్కువగా ఉండేది.

తన తండ్రి పని చేస్తున్న పంజాబ్ విశ్వ విద్యాలయంలో పట్టభద్రుడైన తర్వాత బ్రిటన్‌లోని లండన్ యూనివర్శిటీ నుండి డాక్టర్ ఆఫ్ సైన్సు పట్టాను

# 12.హర గోవింద్ ఖొరానా

## (9-1-1922నుండి 9-11-2011)



కృత్రిమ జన్యువును సృష్టించి శాస్త్రలోకాన్నే అబ్బురపరచిన మేధావి, భారత సంతతికి చెందిన జీవ శాస్త్రజ్ఞుడు హరగోవింద్ ఖొరానా.

1922 జనవరి 9న పంజాబ్ రాష్ట్రం రాయ్‌పూర్ (ప్రస్తుత పాకిస్తాన్‌లో ఉన్నది)గ్రామంలో పుట్టాడు. ఆ పల్లెలో వీరిదే విద్యావంతుల కుటుంబం. ఇతనికి ఒక అక్క, ముగ్గురు అన్నలు. తండ్రి ఇళ్ళ శిస్తు వసూలు చేసేవాడు. పేద కుటుంబమైనా ఇతని తండ్రికి పిల్లల చదువుపై ఎంతో శ్రద్ధ ఉండడం వల్ల ఇంటిలోనే వారికి బాగా తర్ఫీదు ఇచ్చేవాడు. చెట్టు క్రిందనే పిల్లలు చదువుకునేవారు.

ఖొరానా మొదట ముల్తాన్ దయానంద్ ఆర్యవిద్యా ఉన్నత పాఠశాలలో చదివాడు. పంజాబ్ లోని లాహోర్ లోని పంజాబ్ విశ్వ విద్యాలయం నుండి 1943లో బి.ఎస్.సి, 1945లో ఎం.ఎస్.సి పట్టాలు పొందాడు. రసాయన శాస్త్రంలో ఎం.ఎస్.సి చేసిన ఖొరానా లివర్‌పూల్ లోని మాంచెస్టర్ విశ్వ విద్యాలయం నుండి 1948లో పి.హెచ్.డి చేసాడు. తర్వాత 2 సం॥లు 1948-1949లో స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్‌లో కర్బన రసాయ శాస్త్రంలో పరిశోధనలు ప్రారంభించాడు. భారత ప్రభుత్వంచే పరిశోధనల నిమిత్తం ప్రభుత్వ స్కాలర్ షిప్‌పై ఇంగ్లాండుకు పంపబడినాడు. నోబెల్ గ్రహీత సర్ అలెగ్జాండర్ టాడ్ పర్యవేక్షణలో కేంబ్రిడ్జిలో కొంత కాలం 1950-1952లో పరిశోధనలు చేసాడు. తర్వాత బ్రిటీష్ కొలంబియా

**End of Preview.**

**Rest of the book can be read @**

[http://kinige.com/book/Visishta+Sastravettalu](http://kinige.com/book/Visishta+Sastravettalu)

* * *